# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 17 జూన్, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు పరిహారం చెల్లించాలని కోరుతూ...**

**అయ్యా!**

2021 ఖరీఫ్ లో తుఫాన్లు అధిక వర్షాలు,వరదలు చీడపీడలు వలన 36 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి, పత్తి, మిరప, వేరుశెనగ ,అపరాలు తదితర పంటలు పూర్తిగా ధ్వంసం అయినాయి. దీనికితోడు పత్తి, మిరప పంటలకు వాతావరణ ప్రభావం వలన పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది కానీ అచరణలో రైతులందరికీ సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. తీవ్రంగా నష్టపోయిన కౌలురైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారు. కానీ వారికి ఈ స్కీము ద్వారా ఎలాంటి సహాయం అందడం లేదు. కాబట్టి వారిని ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని కోరుతున్నాను.

జూన్ 14న మీరు రూ.29,77కోట్లను 15.60 లక్షల మంది రైతులకు పరిహారం లబ్ధిదారుల జాబితాను విడుదల చేశారు. కానీ ఆర్.బి కేంద్రాలలో లబ్ధిదారులు లిస్టును కొన్ని కేంద్రాల్లో గోప్యంగా ఉంచారు.ఎవరికి వచ్చిందో రాలేదో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది. పరిహారం అందించడానికి తీసుకున్న ప్రమాణాలు కూడా సమగ్రంగా లేవని తెలుస్తోంది. అంతేకాదు ఈ క్రాఫ్ బుకింగ్ సక్రమంగా జరగలేదు.ఈకెవైసి చేసే సందర్భంలో రైతులకు తగిన సమాచారం ప్రభుత్వం ఇవ్వలేదు. ప్రచారం కూడా లేకపోవడంతో చాలా మంది రైతులకు తెలియలేదు. క్రాఫ్ కటింగ్ ఎక్స్పెరిమెంట్స్ సక్రమంగా జరపలేదు. పర్యావరణ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోలేదు. నష్టపరిహారాన్ని అంచనా వేసేటపుడు అనుసరించిన విధానం లోపభూయిష్టంగా ఉంది.ఈ క్రాఫ్ బుకింగ్ చేసే సందర్భంలో అధిక వర్షాలు, తుఫాను, వరదలు,చీడపీడలు రావటంతో పంటను కాపాడుకోవటంలో రైతులు తీరిక లేకుండా ఉన్నారు. ఇ-క్రాఫ్, బుకింగ్, ఇకెవైసి చేయటంలో రైతులకు సరైన అవగాహన ప్రభుత్వం కల్పించలేదు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు లేక పోవడంతో ఇ- క్రాఫ్ బుకింగ్ జరగలేదు. అందువల్లనే కౌలు రైతులు బీమా పరిహారం నోచుకోలేదు. ఫిర్యాదు చేసుకోవడానికి గడువు 15 రోజులు ఇచ్చినప్పటికీ ఫిర్యాదులు పరిష్కరించాలంటే ఆర్ బి కేంద్రంలో ఉన్న సిబ్బంది సరిపోరు.

రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి, పంటలు దెబ్బ తిన్న ప్రతిరైతుకు భీమా పరిహారం అందించటానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఇ-క్రాఫ్ బుకింగ్ జరగని కౌలు రైతులను గుర్తించి పరిహారం అందే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి